**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల  మంగళవారం 8 అక్టోబర్ 2024  పేజీలు : 5 వేల : 2.00


## ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై ప్రభుత్వం కీలక ప్రకటన




**మన వార్త** తెలంగాణలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పొందేందుకు పౌరసరఫరాల శాఖ అప్లికేషన్ విడుదల చేసినట్టు సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అవుతున్న వదంతులపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. తెలుగు భాషలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు అప్లికేషన్ను ఇప్పటివరకు రూపొందించలేదని స్పష్టం చేసింది. ఎలాంటి దరఖాస్తులు స్వీకరించడం లేదని తేల్చి చెప్పింది. ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం తెలుగులో ఒక అప్లికేషన్ రూపొందించి అందుబాటులోకి తీసుకొచ్చినట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరగడాన్ని ప్రభుత్వం గమనించింది. గ్రామాల్లో రేషన్ కార్డు లేని కుటుంబాలు ఆ దరఖాస్తు పూర్తి చేసి ఆధార్ సంఖ్య, సభ్యుల జనన ధ్రువీకరణ పత్రాలు, కుటుంబ ఫొటో జత చేసి స్థానిక వీఆర్ఓలకు ఇవ్వాలని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కొంత మంది దళారులు లబ్ధిదారులతో దరఖాస్తులు నింపిస్తున్నారు. మండల కేంద్రాల్లో జిరాక్స్ సెంటర్లు, తహసీల్దార్ కార్యాలయాల వద్ద హడావుడి కనిపిస్తోంది. ఈ విషయం ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించి, కుటుంబ డిజిటల్ కార్డుల కోసం దరఖాస్తు చేయడానికి పౌరసరఫరాల శాఖ ఎటువంటి దరఖాస్తు రూపొందించలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ ప్రకటన విడుదల చేశారు. దళారులను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.

## హైకోర్టులో పిటిషన్

### ఆగిన స్పెషల్ టీచర్ల సర్టిఫికెట్ల వెరిఫికేషన్




**మన వార్త** హైకోర్టు కేసుతో డీఎస్సీ స్పెషల్ టీచర్ల రిక్రూట్మెంట్ ప్రక్రియ పలు జిల్లాల్లో ఆగిపోయింది. తమకు టెట్ అవసరం లేదని కొందరు స్పెషల్ టీచర్ అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో, స్పెషల్ ఎస్జీటీ కేటగిరీలో 13 జిల్లాలు, స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో 14 జిల్లాల్లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఆగిపోయింది. అయితే, ఇటీవల కోర్టుకు పోయిన కొందరు అభ్యర్థులు అప్పీల్ విత్ డ్రా చేసుకోవడంతో, ఆదివారం ఐదు జిల్లాల్లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్?కు అధికారులు అవకాశం ఇచ్చారు. కాగా, ఈ నెల 2 నుంచి 5 వరకూ డీఎస్సీ 2024 జనరల్ పోస్టులకు 1: 3 చొప్పున సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు 25,924 మంది అభ్యర్థులను పిలవగా.. 24,466 మంది అటెండ్ అయినట్టు అధికారులు ప్రకటించారు.

## సింగరేణి కార్మికులకు బోనస్ చెక్కుల పంపిణీ




**మన వార్త** తెలంగాణలో అధికారంలోకి వచ్చాక ప్రతి వ్యవస్థలో మార్పులు తెచ్చామన్నారు మంత్రి శ్రీధర్ బాబు. ప్రజాభవన్లో సింగరేణి కార్మికులకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబు , మంత్రి పొంగులేటి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మక్కాన్ సింగ్, ప్రేమ్ సాగర్ రావు, వినోద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీధర్ బాబు.. సింగరేణిలో 1800 ఉద్యోగ నియామాకాలు చేపట్టామన్నారు. సింగరేణి ఉద్యోగాల్లో భర్తీ, కారుణ్య నియామకాల్లో కీలక మార్పులు చేపట్టామన్నారు. సింగరేణి కార్మికుల కోసం కోటి రూపాలయ భీమా పథకం ప్రారంభించామని చెప్పారు. చెన్నూరు, రామగుండంలో స్కిల్ డెవ్ లప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. సింగరేణి కార్మికులను లాభాల్లో భాగస్వాములను చేశామని చెప్పారు శ్రీధర్ బాబు. 2023-24 సంవత్సరానికి గానూ సింగరేణికి రూ. 2412 కోట్ల లాభం వచ్చింది. అయితే లాభాల్లో 33 శాతం రూ. 796 కోట్లు బోనస్ ప్రకటించింది ప్రభుత్వం. దీంతో ఒక్కో కార్మికుడికి లక్షా 90 వేలు బోనస్ రానుంది. గతేడాదితో పోలిస్తే ఈ సారి ఒక్కో కార్మికుడికి 20 వేలు అదనంగా బోనస్ ఇస్తుంది సర్కార్. అలాగే ఎప్పుడూ లేని విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేల బోనస్ ఇస్తంది సింగరేణి యాజమాన్యం.

## ఖండాంతరాలు దాటిన బతుకమ్మ ఖ్యాతి

### ఫెస్టివల్ వీక్‌గా ప్రకటించిన యూఎస్ ప్రభుత్వం




**మన వార్త** తెలంగాణ పూల పండగ ఖ్యాతి ఖండాంతరాలను దాటింది. బతుకమ్మ సంబుర ప్రాశస్త్యాన్ని, పండగలోని పరమార్థాన్ని అమెరికాలో పలు రాష్ట్రాలు గుర్తించాయి. జార్జియా, వర్జీనియా రాష్ట్రాలతోపాటు ఉత్తర కరోలినా రాష్ట్రంలోని చార్లెట్, రాలేహ్ సిటీలు బతుకమ్మ పండుగను అధికారికంగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేశాయి. ఇక నుంచి ఆయా రాష్ట్రాల్లో ఈ ఉత్సవాన్ని అందరూ కలిసి సమిష్టిగా నిర్వహించుకోవాలని డెసిషన్?తీసుకోవడం విశేషం. ది ఫెస్టివల్ ఆఫ్ లైఫ్ ఆధారంగా 9 రోజులుగా జరిగే ఈ వేడుక తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పడుతుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు ఆయా రాష్ట్రాల గవర్నర్లు ఈ వారాన్ని బతుకమ్మ పండుగ, తెలంగాణ హెరిటేజ్ వీక్ గా ప్రకటించారు. బతుకమ్మ ఎంతో ప్రత్యేకమైన, ప్రాముఖ్యతగల పండుగల్లో ఒకటని.. ఈ ఉత్సవాన్ని 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలే కాకుండా అమెరికాలో స్థిరపడ్డ 12 లక్షల మంది ఎన్నారైలు కూడా ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని జార్జియా, వర్జీనియా రాష్ట్రాల గవర్నర్లతోపాటు ఉత్తర కరోలినాలోని చార్లెట్, రాలేహ్ మేయర్లు అభివర్ణించారు. ఈ ఉత్సవాన్ని అందరూ కలిసి సమిష్టిగా నిర్వహించుకోవాలని నిర్ణయం తీసుకుంది. దీంతో వారికి గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి మంచిబుద్ధిని ప్రసాదించు తల్లీ

### -మాజీ మంత్రి హరీష్ రావు పూజలు



**మన వార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంచి బుద్ధిని ప్రసాదించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు దుర్గాదేవి అమ్మవారిని వేడుకున్నారు. సోమవారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మల్కాజిగిరిలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ సుందరీకరణ, హైడ్రా పేరుతో పేదవారిని ఆవేదనకు గురి చేస్తున్నారన్నారు. అవకాశాలు వస్తే పేదలకు మంచి చేయాలని.. అంతేగానీ పేదలను కన్నీరు పెట్టించడం సరికాదన్నారు. మాజీ సీఎం కెసిఆర్ తెలంగాణలో తాగునీరు, , సాగునీరు, కరెంటు సమస్యలను లేకుండా చేశారని, హైదరాబాద్‌ను దేశానికి రోల్ మోడల్ గా అభివృద్ధి చేశారన్నారు. బతుకమ్మ, దసరా పండుగను వివిధ దేశాలు జరుపుకుంటున్నాయన్నారు. పూలను పూజించే ఏకైక పండుగ మన బతుకమ్మని, ప్రకృతికి మనం అంత గౌరవం ఇస్తామన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణ ప్రజలందరూ కలిసి పండుగలు జరుపుకోవడమే నిదర్శనమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## దసరా పండుగ నేపథ్యంలో ప్రత్యేక బస్సులు




మన వార్త :దసరా పండుగ నేపథ్యంలో, ప్రజలు సొంతూళ్లకు పయనమవుతున్నారు. ముఖ్యంగా, తెలుగు రాష్ట్రాలకు చెందిన వలసజీవులు హైదరాబాద్ నుంచి తమ స్వస్థలలాకు వెళుతున్నారు. దాంతో, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు విపరీతమైన రద్దీతో కిటకిటలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ దసరా స్పెషల్ బస్సులు ప్రకటించింది. దసరా డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని 6,304 ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడించారు. బతుకమ్మ, దసరా పండుగలకు తమ సొంతూళ్లకు వెళ్లే వాళ్లు ఇబ్బంది పడకుండా, వేల సంఖ్యలో ప్రత్యేక బస్సులు తిప్పుతున్నామని సజ్జనార్ వివరించారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమల్లో ఉన్నందున, గతేడాదితో పోల్చితే అదనంగా మరో 600 బస్సులు నడుపుతున్నామని వెల్లడించారు. ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు రద్దీ ఉంటుందని భావిస్తున్నామని సజ్జనార్ తెలిపారు.

# ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం...



**-ముఖ్యమంత్రి గారి దృష్టికి మీ సమస్యలను తీసుకొనిపోతా...**
**-మత్స్యకారులు అందరూ ఆరోగ్యం భీమా తప్పక తీసుకోవాలి.**
**-యువత చొరవ తీసుకుని, ప్రతి ఒక్కరికి ఆరోగ్య భీమా ఇప్పించాలి.**

**హన్వాడ. అక్టోబర్ 07. (మన వార్త ప్రతినిధి ):**
మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని, హన్వాడ మండలంలోని, ఇబ్రహింబాద్ గ్రామంలోని, హేమా సముద్రంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి హేమ సముద్రం చెరువు లో చేప పిల్లల ను వదిలి మాట్లాడుతూ, దసరా పండుగ ముందుగా, మత్సకారుల సంక్షేమం కోసం. మీ సమస్యలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని, ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ విధిగా ఆరోగ్య భీమా తీసుకోవాలని, ఆరోగ్య భీమా ను ప్రతి ఒక్కరికి ఇప్పించాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి,ఫిషరీస్ ఎడి రాధా రోహిణి,, మత్సకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గంజి ఆంజనేయులు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద పెద్ద విజయ్ కుమార్, మండల తహశీల్దార్ కిష్ట్యానాయక్, ఎంపిడిఓ యశోద , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, గ్రామ సంఘం అధ్యక్షులు వెంకట్రాములు, మాజీ ఎంపిటిసి ఒన్నాడ అంజన్న , రాంచంద్రయ్య, యాదిరెడ్డి, సత్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై పది రోజుల స్పెషల్ డ్రైవ్



**-గ్రామాల్లో చాటింపు వేయించండి...**
**-ఫ్యామిలీ గ్రూపింగ్ వెంటనే పూర్తి చేయించండి...**
**-ఆధార్ సమస్యలను కూడా పరిష్కరించండి...**
**-రూ.2 లక్షలకు మించి రుణాలున్న రైతుల వివరాలు సేకరించండి...**

జడ్చర్ల, అక్టోబర్ 7: అర్హత కలిగిన ప్రతి రైతుకూ రుణ మాఫీ చేయడానికి వీలుగా జడ్చర్ల నియోజకవర్గంలో పది రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. రుణమాఫీకి ఆటంకాలుగా మారిన ఫ్యామిలీ మ్యాపింగ్, ఆధార్ మిస్ మ్యాచింగ్ లతో పాటుగా రూ.2 లక్షలకు పైగా రుణాలు కలిగిన ప్రతి రైతును కలిసి వారి వివరాలు సేకరించాలని కోరారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన వ్యవసాయాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం 26,662 మంది రైతులకు రూ.207 కోట్ల రుణాలను ఇప్పటి వరకు మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. అయితే ఫ్యామిలీ మ్యాపింగ్, ఆధార్ కార్డుల్లో తప్పులు దొర్లడం లాంటి కారణాలతో అర్హత కలిగిన రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్న ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని చెప్పారు.అయితే ఫ్యామిలీ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే రూ.2 లక్షలకు పైగా రుణాలు ఉన్న వారు తమ రుణాలు మాఫీ అవుతాయో లేదోనన్న సందేహంలో ఉన్నారని, అయితే ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని అనిరుధ్ తెలిపారు. రూ.2 లక్షలకు పైగా రుణాలు కలిగిన వారు అదనపు మొత్తాలను బ్యాంకులకు చెల్లిస్తే వాటిలో రూ.2 లక్షల దాకా రుణాన్ని ప్రభుత్వం మాఫీ చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందన్నారు. అందుకే రూ.2 లక్షలకు పైగా రుణాలు కలిగిన రైతులు రూ.2 లక్షలకు పైబడి ఉన్న అదనపు మొత్తాలను చెల్లిస్తే రూ.2 లక్షల రుణమాఫీని విడతల వారీగా చేయించే బాధ్యత తనదేనని స్పష్టం చేసారు. కొంత మంది రైతులు పంట రుణాలు తీసుకొనే సమయానికి వారికి భూములు ఉండగా ఆ తర్వాత వాటిని వివిధ కారణాలతో అమ్ముకున్న కారణంగా ప్రస్తుతం వారికి పాస్ బుక్కులు లేని పరిస్థితి ఉందని అన్నారు.

# శాశ్వత పరిష్కారం చూపిస్తా ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, అక్టోబర్ 07 (మన వార్తా ప్రతినిధి ):**
కాలనీల్లో ఉన్న పలు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తా అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణం లోని భగీరథ కాలనీ వీధి నెంబర్ 2 లో ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ తో కలిసి పర్యటించారు. కాలనీల్లో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు, కాలనీ లో తిరిగి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగీరథ కాలనీ లే అవుట్ గత 25 సంవత్సరాల క్రితం చేసిందని, కాలనీ చాలా పెరిగిందని, ఇక్కడ ఉన్న డ్రైనేజీ వ్యవస్థ కూలిపోయిందని, వెంటనే డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి, పట్టణంలో నుంచి డ్రైనేజీ నీరు ను మహబూబ్ నగర్ పట్టణం నుంచి బయటికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని, అధికారులను ఆదేశించారు. రాబోయే 5, 6 నెలల్లో పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం చేస్తామని, ప్రణాళికలు సిద్ధం చేయాలని మున్సిపల్ చైర్మన్ గారికి మరియు అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అంతేకాకుండా పక్కా ప్రణాళిక తోటి రానున్న 4,5 సంవత్సరాల కాలంలో మహబూబ్ నగర్ పట్టణంలో రోడ్డు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్లు ప్రశాంత్, మోయిన్ అలి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఇఇ యు.బస్వరాజు, ఎఇ వైష్ణవి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, భాజాపా పట్టణ అధ్యక్షులు పాండురంగ రెడ్డి కాలనీ పెద్దలు సుదర్శన్ రెడ్డి, జగదీశ్వర చారి వెంకటేశ్వరరావు, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

# సిసి రోడ్ , శ్రీ లక్ష్మీ గోశాల షెడ్ ప్రారంభోత్సవం



**మహబూబ్ నగర్. అక్టోబర్ 07 (మన వార్త ప్రతినిధి ):**
మహబూబ్ నగర్ పట్టణం, చిన్నదర్పల్లి 15 వ వార్డులో స్వయం భూ గా వెలసిన శ్రీ లక్ష్మీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ?10 లక్షలతో నిర్మాణం చేసిన శ్రీ లక్ష్మీ గోశాల షెడ్ ను, సిసి రోడ్ ను సోమవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు, అనంతరం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్ లు, లతా శ్రీ లక్ష్మణ్ నాయక్, మోతిలాల్, జాజి మొగ్గ నర్సింహులు, నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ని ముట్టడించిన కాంగ్రెస్ పార్టీ



**- గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి**
**- మున్సిపల్ మాజీ చైర్మన్ గాడేపల్లి భాస్కర్**
**- గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**

**గజ్వేల్ అక్టోబర్ 07(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
శాసనసభ ఎన్నికలు అయినప్పటి నుండి గజ్వేల్ శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు గురి అవుతున్నారని ముఖ్యంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఇవ్వలేకపోతున్నారని తక్షణమే గజ్వేల్ శాసనసభ్యులు స్పందించి దసరాల్లోపు చెక్కులను పంచాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది..ఆ బిఆర్ఎస్ నాయకుడికి సవాల్ విసురుతున్నాం నీకు కేసీఆర్ తో మాట్లాడే దమ్ము ధైర్యం ఉంటే తక్షణమే కళ్యాణ లక్ష్మి చెక్కులను పంచి అలాగే గజ్వేల్ లో మిగిలిపోయిన పనులు బస్టాండ్ గాని, రింగ్ రోడ్డు పనులు, స్థానిక సమస్యలపై పరిష్కరించాలని చెప్తున్నాం ఎందుకంటే గజ్వేల్ లో మున్సిపల్ చైర్మన్ తో పాటు ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు బిఆర్ఎస్ నాయకులే ఉన్నారు ప్రజా సమస్యల పరిష్కరించడంలో వైఫల్యం చెందితే మీ నాయకులతోటి రాజీనామా చేయించి పక్కకు తప్పుకోవాలి అంతేగాని కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తే సహించమని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో వెంకట నరసింహారెడ్డి వర్గల్ మోహన్ శ్రీనివాస్ రెడ్డి సుఖేందర్ రెడ్డి మతిన్ కరుణాకర్ రెడ్డి వహీద్ బోస్ గంగిశెట్టి రాజు అజార్ రాజశేఖర్ రెడ్డి బంగారు రెడ్డి శివుడు శివారెడ్డి నక్క రాములు నక్క రేగొండ ఉదయం శ్రీనివాస్ రెడ్డి తాడేపల్లి శీను జహీర్ జంగం రమేష్ గౌడ్ ఇక్బాల్ కొడకండ్ల బాలు డబ్బు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొప్పుల రమేష్ మాదిగ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 7 (మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.లక్ష్మీదేవి పల్లి మండలం శేషగిరి నగర్ కు చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దళిత ఉద్యమ నాయకుడు కొప్పుల రమేష్ మాదిగను ది. 7/10/24 న తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా మోదుగు జోగారావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 7 (మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో సామాజిక స్పృహ కలిగిన,అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న,ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం,విద్యా,ఉపాధి కలిపించాలని ట్రస్ట్ ద్వారా సేవలు అందించిన,అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాలుగొంటున్న,జే.ఏ.సి. రాష్ట్ర నాయకులు విద్యావంతుడు, గ్రామీణ ప్రాంతంలో చిన్నవారి నుండి పెద్ద వారి వరకు ఇష్టపడే,జనాధారణ కలిగిన ఆటకు, కబడ్డీ జిల్లా అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా మోదుగు జోగారావు ఎన్నిక అయ్యిన సందర్భంగా పలువురు ప్రముఖులు,డా.జి.యన్.ఆర్.ట్రస్ట్ సభ్యులు,జే.ఏ.సి.నాయకులు,ప్రజా సంఘాల నాయకులు,అభిమానులు,శ్రేయోభిలాషులు అభినందనలు,శుభాకాంక్షలు తెలిపినారులి

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ తక్షణమే వేతనాలు చెల్లించాలి



**-ప్రతి కాంట్రాక్ట్ కార్మికునికి 5000/- లాభాల వాటా చెల్లించాలి....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 7 (మన వార్త ప్రతినిధి )**
సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ దసరా పండగ సమీపిస్తున్న నేపథ్యంలో బిల్లులతో సంబంధం లేకుండా తక్షణమే వేతనాలు చెల్లించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు.సోమవారం నాడు కార్పొరేట్ లోని కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లులతో సంబంధం లేకుండా తక్షణమే వేతనాలు చెల్లించాలని,ఇటీవల నిర్ణయించిన లాభాల వాటా చెల్లింపు కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఎటువంటి జాప్యం లేకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు.సింగరేణి యాజమాన్యం అంచనా ప్రకారం సుమారు 27 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నట్లుగా తేలిందని వీరందరికీ గత ఆర్థిక సంవత్సరంలో 100 మాస్టర్లు అంతకన్నా ఎక్కువ ఉన్నవారికి 5000/- చొప్పున లాభాల వాటా ఈనెల 7వ తేదీన కాంట్రాక్ట్ కార్మికుల ఖాతాలలో జమ చేయాలని నిర్ణయించిన దాని ప్రకారం అమలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో యూనియన్ నాయకులు కే నరసింహ,వినోద, అనసూర్య,శంకర్,ఎస్ లక్ష్మి,శాంత తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించిన బుక్ లెట్ ను ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య



**హన్మకొండ అక్టోబర్ 8(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకానికి సంబంధించి జిల్లాలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవల వివరాలతో కూడిన బుక్ లెట్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆవిష్కరించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో ఆరోగ్యశ్రీ పథకంలో అందించే శస్త్ర చికిత్సలు, థెరపీల వివరాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన బుక్ లేట్ ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా అందించే శస్త్ర చికిత్సలు, థెరపిల వివరాలను కలిగిన బుక్ లేట్ ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ కె.నారాయణ, వెంకటేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు ప్రభుత్వానికి వినతి పత్రం



**మహబూబ్ నగర్. అక్టోబర్ 07.(మన వార్త ప్రతినిధి ) :**
పదవీ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు వచ్చే అరకొర పెన్షన్ అయినా వెంటనే వచ్చేలా చూడాల్సిందిగా టి ఎస్ సి పి ఎస్ ఇ యు మహాబూబ్ నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా టి ఎస్ సి పి ఎస్ ఇ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.యం.చంద్రకాంత్ మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల నుండి డిడక్ట్ అయిన సీపీఎస్ అమౌంట్ తేదీ.01.09.2024 నుంచి నేటివరకు ప్రాన్ అకౌంట్ లో జమ కాకపోవడం వల్ల ఈమధ్య కాలంలో రిటైర్మెంట్ అవుతున్న సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు అరకొరగా వచ్చే సీపీఎస్ పెన్షన్ కూడా పొందలేక కుటుంబ పోషణ కూడా భారంగ మారిందని వెంటనే సీపీఎస్ అమౌంట్ ప్రాన్ అకౌంట్ లో జమయించి సమస్యను పరిష్కరించాల్సిందిగా .కలెక్టర్ మహాబూబ్ నగర్ జిల్లా ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో రాష్ట్ర ఐ టి సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేష్ అధ్యక్షులు బాలస్వామి,జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్,వెంకటయ్య,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ దేవి నవరాత్రులలో భాగంగా అన్నదాన కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 7 ( మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెం నందు వినాయక యూత్ ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా 5వ రోజు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నవరాత్రులు కనకదుర్గమ్మ దేవిని ఎంతో నియమ నిష్ఠలతో అమ్మవారిని పూజా కార్యక్రమాలు నిర్వహించి తొమ్మిది రోజులు ఒక్కొక్క అలంకారణతో పూజా కార్యక్రమాలు నిర్వహించి మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషాన్నిస్తుందని అలాగే మన వార్డు ప్రజలు ఆ కనకదుర్గమ్మ దయవల్ల సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు యొక్క కార్యక్రమంలో కౌన్సిలర్ రాజకుమారి, మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ కుమార్ రాము చరణ్ పవన్ నాగరాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మూసి పరివాహక ప్రాంతాల్లో పర్యటించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 7 (మన వార్తా ప్రతినిధి)**

చైతన్యపురి చైతన్యపురి డివిజన్ నందు మూసి పరివాహక ప్రాంతాలను సందర్శించిన లిసిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారు ఈ సందర్భంగా మూసి పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న అటువంటి ప్రజలు భయాందోళన గురవుతున్నారని ప్రభుత్వం తన వైఖరి స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని మూసి సుందరీకరణ కోసం హైడ్రా ప్రాజెక్టును తీసుకోవచ్చారా లేదా వరద ప్రభావిత ప్రాంతాలకు ముప్పు వాటిల్లకుండా తీసుకోవచ్చారా, ప్రభుత్వ భూములు అక్రమలకు గురైన చోట ఈ హైడ్రాన్ ఉపయోగిస్తున్నారా అనే సందేహం ప్రతి ఒక్కరిలో ఉందని దీనిపై ప్రభుత్వం స్పందించి ఒక వైట్ పెపర్ ను విడుదల చేయాలని అసలు మూసి పరివాహక ప్రాంతాల్లో ఎన్ని లక్షల ఇల్లు ఉన్నాయి, ఎక్కడ వాటిలో ముప్పుకి గురవుతున్నాయి అనేది గుర్తించాలని అదేవిధంగా ప్రభుత్వ భూమిని ఆక్రమణకు గురి అయినట్లయితే అక్కడ నివసిస్తున్న పెద వారికి జీవో నెంబర్ 58 ప్రకారం క్రమబద్ధీకరణ చేసి వారికి అప్ప చెప్పాలని జీవో నెంబర్ 59 ప్రకారం మధ్య తరగతికి పైబడిన వాళ్ళు ఉంటే ప్రభుత్వం సిస్తూ ప్రకారం వారి నుండి కొంత వసూలు చేయొచ్చు గాని నిర్దాక్షిణ్యంగా ఏళ్ల తరబడి నివసిస్తున్న మూసి పరివాహక ప్రాంతాల ప్రజలను భయాందోళన గురి చేయవద్దని ఇలా చేయడం ద్వారా ప్రభుత్వం పై ఒక అపనమ్మకం ఏర్పడుతుందని వారు తెలియజేశారు ఏదేమైనా హైడ్రా పేరుతో ప్రజలను భయాందోళన గురి చేయవద్దని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య నాయక్,కలని పెద్దలు శ్రీనివాస్, అశోక్,మూసి పరివాహక ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ గా తిరుపతి



**హసన్ పర్తి అక్టోబర్ 8(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన తంగేళ్లపల్లి తిరుపతి నియమితులయ్యారు.గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కొరకు తిరుపతి చేసిన విశిష్ట సేవలను గుర్తించి అధిష్టానం ఆయనను వైస్ చైర్మన్ గా నియమించింది.వైస్ చైర్మన్ గా తిరుపతితో పాటు హసన్ పర్తి మండలం లోని పలు గ్రామాలకు ఈ పదవులు దక్కాయి నాగారం కు చెందిన గౌరీ రాజిరెడ్డి, జయగిరి కి చెందిన పల్లె దయాకర్, సీతంపేట కు చెందిన జాడి రాజీవ్ గాంధీ లను మార్కెట్ డైరెక్టర్ లుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు నిమ్మాని శేఖర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు తోకల లక్ష్మారెడ్డి, హసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి,తన వెన్నంటే ఉండి నడిచిన తోటి కాంగ్రెస్ కార్యకర్తలందరికీ తిరుపతి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## అమ్మవారి మండపం వద్ద మహా అన్నదాన వితరణ



**కమలాపూర్ అక్టోబర్ 07(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**

అమ్మలగన్న అమ్మ మూలపుటమ్మ దుర్గామాత దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ వారు కమలాపూర్ మండల కేంద్రం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఏర్పాటుచేసిన అమ్మవారి మండపం వద్ద ఐదో రోజున కమిటీ సభ్యులు మహా అన్నదాన, ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమలాపూర్ సీఐ హరికృష్ణ హాజరై భక్తులకు అన్న వితరణ చేసి, అనంతరం అమ్మవారి దర్శనం చేసుకొని కృప కటాక్షాలు ఆశీస్సులు పొందాడు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి మహాన్నదాన, ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా మౌటం కుమారస్వామి కనకదుర్గ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జంగిలి రాజేష్ ఉపాధ్యక్షులు జంగిలి రాకేష్ కార్యదర్శి గంధ సిరి అనిల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అభిమానులు అధిష్టానం పరిశీలనలో లాల్ సింగ్ నాయక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 7 మన వార్తా ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం.అతనొక గిరిజన నాయకుడు ఉన్నత విద్యను అభ్యసించి అతి చిన్న వయసులోనే రాజకీయ చతురతులు నేర్చుకొని తన యొక్క బలమైన గొంతుతో అధికార బిఆర్ఎస్ పార్టీకి ధీటుగా రేవంత్ రెడ్డి అడుగుజాడల్లో కొత్తగూడెం రేవంత్ రెడ్డి అని పిలుచుకునేలా రేవంత్ రెడ్డి జన్మదిన కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తూ భవిష్యత్తు నాయకుడు రేవంత్ రెడ్డి అంటూ జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేస్తూ రేవంత్ రెడ్డిని విమర్శిస్తే.బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్న క్రమంలో లాల్ సింగ్ నాయక్ అత్యధికంగా ప్రీవియెంట్ అరెస్ట్ అయి పోలీస్ స్టేషన్లో నిద్రిస్తూ ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న మెజార్టీ వర్గాల నాయకుడైన లాల్ సింగ్ నాయక్ కె కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో ఆయనను కూర్చోబెట్టి ఆలోచనలో ఉన్నట్లు గాంధీభవన్లో చర్చ జరుగుతుంది ఈ విషయంపై ఆనందం వ్యక్తం చేసిన లాల్ సింగ్ అభిమానులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తల చర్చ ఎందరినో ఆనందపరుస్తుంది అదే జరిగితే కాంగ్రెస్ పార్టీలో నిస్వార్థంగా పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తను గుర్తించి వారి యొక్క సమస్యలు పరిష్కరిస్తూ వారికి అండదండగా ఉండే నాయకత్వ లక్షణాలు కలిగి అతను అతి తక్కువ కాలంలోనే ఫోటో లీడర్ కాదు ఫైటర్ అని ప్రత్యేక గుర్తింపు పొందాడు క్రమశిక్షణ నిజాయితీ అన్ని విధాలుగా సమర్ధుడు లాల్ సింగ్ నాయక్ అని అంటున్నారు ప్రధానంగా బీదలకు అణగారిన వర్గాలకు అండగా చాలా రోజుల తర్వాత ఒక నాయకుడి సపోర్ట్ దొరికే అవకాశం ఉంది మొదటి నుంచే లాల్ సింగ్ నాయక్ అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడేవాడు అతని పేరు చెప్తే అవినీతిపరులకు ఆర్థిక నేరస్తులకు వెన్నుల్లో వణుకు పుడుతుంది ప్రతి పేదవాడికి సామాన్యుడికి ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం చూపేవాడు ఇంతకాలం ఎలాంటి పదవి హోదా లేకున్నా ఎన్నో జఠిలమైన సమస్యలు పరిష్కరిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన లాల్ సింగ్ నాయక్ వెంటే మేము అంటున్న అభిమానులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మెజార్టీ గిరిజనులు.

## బాక్సింగ్ పోటీలో విద్యార్థికి బంగారు పతకం



మహమ్మదాబాద్ మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన జోగు వైష్ణవి రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. షేక్ పేటలో మూడు రోజులపాటు జరిగిన పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో వైష్ణవి మొదటి బహుమతి పొందింది. వైష్ణవి నార్సింగిలోని గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరచడంతో విద్యార్థినిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందనలతో ముంచెత్తారు.

## బీసీలంతా ఏకతాటిపైకి రావాలి మాజీ మంత్రి...




**–14 మండలాల నుంచి హాజరైన ప్రతినిధులు...**
**–బీసీ జేఏసీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సుందర్ రాజ్ యాదవ్...**
**–త్వరలో పూర్తి స్థాయి జిల్లా కమిటీ ఎన్నిక...**

**కమలాపూర్ అక్టోబర్ 07(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**

రాజ్యాధికారం కోసం, సామాజిక న్యాయం కోసం బీసీలంతా ఏకతాటిపైకి రావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. సోమవారం మాస్టర్ జీ కాలేజీ కాన్ఫరేన్స్ హాల్లో బీసీ జేఏసీ కన్వీనర్, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ అధ్యక్షతన బీసీ ధూందాం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ బీసీలంతా ఏకతాటిపైకి రాజ్యాధికారం దిశగా పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అగ్రవర్ణాలు బీసీలను కులాలవైజ్ గా చీల్చి వారి పీఠాలు కదలకుండా చూసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు ఏమైతే వారి పీఠం కదిలే అవకాశం ఉంది కాబట్టే మనల్ని ఏకం కాకుండా విచ్చిన్న రాజకీయాలు, తాయిలాలు ఇస్తూ మనల్ని ఏకం కాకుండా అడ్డుకుంటున్నారని, ఇప్పటికైనా వారి కుట్రలను అర్థం చేసుకోని బీసీలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. బీసీలకు రాజ్యాధికారం కావాలంటే బీసీ జనగణన ఒక్కటే పరిష్కార మర్గామని సూచించారు. బీసీ కులాలన్నీ రిజర్వేషన్ల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఓరుగల్లు కేంద్రంగా బీసీ ఉద్యమం మాజీ ఓఎస్ డీ, ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ మాజీ ఓఎస్ డీ, ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ మాట్లాడుతూ బీసీ ఉద్యమం పోరాటాల ఖిల్లా ఓరుగల్లు నుంచే ప్రారంభిద్దామని, తెగించి కొట్లాడుదామన్నారు. ఓరుగల్లు కేంద్రంగా బీసీ ఉద్యమం మొదలైందని, దీన్ని ఉధృతం చేస్తామన్నారు. బీసీల కోసం బీపీ మండల్, కేంద్ర మాజీ మంత్రి శివశంకర్ పాత్రను మరువలేమని కొనియాడారు. పార్టీలకతీతంగా బీసీ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.మేం ఎంతా మాకు అంతా అనేవిధంగా మన వాటా మనకు దక్కేంత వరకు పోరాటం చేయాలని, ఏదైనా పోరాడితే సాధ్యమవుతుంది తప్పా అడుక్కుంటే రాదన్నారు. ఇప్పటికైనా బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలన్నారు. బీసీల రాజ్యాధికారం కోసం ప్రతీ బీసీ కంకణం కట్టుకోవాలని అప్పుడే మనం అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేణు మాధవ్ గౌడ్, పులి రజినీ కాంత్, నరెడ్ల శ్రీధర్, మునిగాల సమ్మయ్య, కావటి స్వామీ.

## దసరా పండగకి ఊరెళ్తున్నారా జాగ్రత్త:నాచారం పోలీసుల హెచ్చరిక




**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, అక్టోబర్8,(మనవార్త).**

దసరా పండగకు ఊరు వెళ్లే వారు విలువైన బంగారు, వెండి, ఆభరణాలు,డబ్బులు,బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలని నాచారం పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పండగకు ఊరెళ్తున్న వేళ తీసుకోవాల్సిన జాగ్రతలపై పలు సూచలు చేస్తూ ఏర్పాటు చేసిన ప్రజా చైతన్య రథాన్ని పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రుద్వీర్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం రుద్వీర్ కుమార్ మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని, ఎవరిమీదైనా అనుమానం వస్తే వెంటనే 100 నెంబర్ కు గాని, పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు.

## లలితా దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం



**అక్టోబర్ 7 మన వార్త ప్రతినిధి.**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం కల్వకుర్తిలో ఈరోజు అమ్మవారు లలితా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వడం జరిగింది.త్రిపురాత్రయంలో రెండవ శక్తి లలితా అమ్మవారు, దేవీ ఉపాసకులకు ఈమె ముఖ్య ఉపాస్యదేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపం ఈమె., పంచదశాక్షరీ మహామంత్రం అధిష్ఠాన దేవతగా లలితా త్రిపురసుందరిని ఆరాధిస్తారు. సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి ఈమె. చెరకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించిన రూపంలో, కుడివైపున లక్ష్మీదేవి, ఎడమవైపున సరస్వతీదేవి సేవలు చేస్తుండగా లలితాదేవి భక్తులను అనుగ్రహిస్తుంది. దారిద్ర్య దుఃఖాలను తొలగించి, సకల ఐశ్వర్య అభీష్టాలను సిద్ధింపచేస్తుంది.దేవాలయంలో ఉదయం 5 గంటల నుంచి సుప్రభాత సేవతో మొదలై అభిషేకం, ప్రత్యేక అలంకరణ మరియు రెండు పర్యాయాలు దంపతులచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించడం జరిగింది.గీతా ప్రచార సమితి వారిచే భగవద్గీత పారాయణం, లలితా సహస్రనామాలు పఠించడం జరిగింది. పట్టణ ఆర్యవైశ్య మహాసభ వారిచే వృద్ధ దంపతులకు సన్మానించడం జరిగింది.ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, శివ జగదీశ్వర్ మరియు ఆర్యవైశ్య సంఘం , వాసవి క్లబ్, అవోప మరియు అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## సూర్యవంశ ఆరెకటికే సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు



**గజ్వేల్ అక్టోబర్ 07(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో సూర్యవంశ ఆరకటికే సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అయిదవ రోజు సోమవారం నాడు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నర్సింగరావు తో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐదవ రోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చిందని, భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఆ అమ్మవారి దయతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ అమ్మవారిని క్రమశిక్షణతో పూజలు చేసిన వారికి కోరిన కోరికలు నెరవేర్చుతుందని వారికి ఆ అమ్మవారి దయ ఎప్పుడు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి,ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బెండే మధు, కౌన్సిలర్ మరికంటి కనకయ్య,పంగ మల్లేశం ,శ్రీనివాస్ రెడ్డి సూర్యవంశం ఆరెకటిక సంఘ సభ్యులు కళ్యాణ్ కార్ కిషన్, కళ్యాణ్ కార్ లింగోజి, రమేష్, జామల్పూర్ నందళల్, విఠల్, శ్రీనివాస్, జామల్పూర్ కళ్యాణ్, కళ్యాణ్ కార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన డోకూరి ప్రభాకర్ రెడ్డి




**అక్టోబర్ 7 మన వార్త ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాల 34 మంది లబ్ధిదారులకు ఎమ్మార్వో తో కలిసి చెక్కులు పంపిణీ చేసిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాంలు, మాజీ ఎంపీటీసీ మల్లి కేడి అంబాజీ , మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, నాయకులు డేవిడ్,బి.నర్సింలు,అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అరిప్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు, శ్రీను, పబ్బతి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం




**-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**
**శంకరపట్నం,అక్టోబర్ 07 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండలంలోని కేశవపట్నం రైతు వేదికలో సోమవారం వివిధ గ్రామాలకు చెందిన 50 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బత్తుల భాస్కర్,పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి ఊకంటి మధుకర్,జిల్లా నాయకులు బండారి తిరుపతి,మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ నాంపెల్లి తిరుపతి,ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి గౌడ్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి,కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం,కన్నబోయిన జంపయ్య, కీసరి సదానందం, పల్లె పాపిరెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షారుఖ్,అజయ్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ వల్ల పశుగ్రాసం దగ్ధం...



**శంకరపట్నం,అక్టోబర్ 07 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
షార్ట్ సర్క్యూట్ వల్ల పశుగ్రాసం దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన కొలాని స్వామి పశువుల మేత కోసం సుమారు 250 వరి గడ్డి కట్టలు నిల్వ చేసుకున్నాడు. సోమవారం మధ్యాహ్నం వరిగడ్డికట్టల మీద నుంచి ఉన్న తీగల వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగి నిప్పులు చెలరేగి గడ్డి కట్టలు కాలి బుడదయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేశారు. అప్పటికే గడ్డి కట్టలు పూర్తిగా కాలిపోయాయి. సుమారు 30 వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు కొలాని స్వామి బోరునా పిలిపించాడు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నాడు.

## మహంకాళి యూత్ మండపం వద్ద మహా అన్నదానం..



**జమ్మికుంట, అక్టోబర్ 07( మన వార్త ప్రతినిధి):**
హిందువులకు ముఖ్యమైన పండుగలలో దసరా ఒకటి. తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు దసరా పండుగ వేడుకలు నిర్వహిస్తారు. శరత్నవరాత్రుల లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం లో మహంకాళి యూత్ ఆధ్వర్యంలో విద్యుత్ కాంతులతో ,రకరకాల సిరిస్ బలుబులతో దేవీ మండపాన్ని సుందరంగా తీర్చి దిద్దారు. ఐదవ రోజు సోమవారం మహచండి దేవిగా భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు.నవరాత్రులలో భాగంగా ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్ శ్రీలత సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, తాసిల్దార్ రమేష్ బాబు, మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, స్థానిక కౌన్సిలర్లు, పొనగంటి రాము, దయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, మద్ది లావణ్య -సంపత్ లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి యూత్ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య..



**జమ్మికుంట, అక్టోబర్ 07( మన వార్త ప్రతినిధి):**
యువకుడు పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ సీఐ రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం జమ్మికుంట మండలం పాపయ్యపల్లె గ్రామానికీ చెందిన శనిగరపు మహేందర్ కొంతకాలంగా ట్రాక్టర్ నడుపుతున్నాడు సారిగా గిరాకీ లేదని ట్రాక్టర్ అమ్మి కారు తీసుకోవాలని తండ్రితో మొరపెట్టుకున్నాడు లేదంటే పురుగుల మందు తాగి చనిపోతా అని బెదిరించి ఈనెల 6 న పురుగుల మందు తాగగా హుటాహుటిన ఎంజీఎం హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడని మృతుని తండ్రి భద్రయ్య ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## కల్వకుర్తిలో గృహాలకు దొరకని సిలిండర్ ప్రైవేట్ వ్యక్తుల దగ్గర హోటల్ లలో ప్రదర్శనం



**అక్టోబర్ 7 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని ఇండియన్స్ గ్యాస్ భాగవతం భారీ మొత్తంలో స్కాం ఆటోల ద్వారా దర్జాగా ఇండియన్ గ్యాస్ లో పని చేసే కొందరు వ్యక్తుల భాగవతంకల్వకుర్తి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ దర్జాగా రాజమార్గంలో లూటీ చేస్తున్నారు.ఒక్కో సిలిండర్ నుంచి రూ. 20,30,40, కమిషన్లు తీసుకుంటూ అక్రమ వసూళ్లకు దర్జాగాపాల్పడుతున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసిన పట్టించుకోవడంలేదనివినియోగదారులు ఆరోపిస్తున్నారు. స్పందించాల్సిన సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం సర్వత్రా విమర్శలకుదారితీస్తోంది.గృహాలకు తక్కువ హోటళ్లకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు ఎక్కువగా సిలిండర్లు సరఫరా చేస్తున్నారు ఒక్కో సిలిండర్ బ్లాక్ లో1000 నుండి2000 రూపాయలు విక్రయాలు చేస్తున్నారు.ఇదేమిటనే కస్టమర్లు అడుగుతే ఒక 50 రూపాయలు మాత్రమే కదా ..?మాకు ఇవ్వాల్సిందని అంటున్నారు. బుక్ చేయకుండా గ్యాస్ ఇవ్వటం లేదు బుక్ చేస్తున్నప్పుడు ప్రభుత్వం రేటు యధావిధిగా మెసేజ్ వస్తుంది, కానీ ఆ విధంగా గ్యాస్ యజమాన్యం గ్యాస్ ఆటో డ్రైవర్లతో దోపిడీకి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కల్వకుర్తి పట్టణంలోని కొన్ని ప్రధాన ప్రదేశాల్లో నేరుగా 10 నుండి 12 సిలిండర్లు వేస్తున్నారు. హోటల్ లో నాలుగు సిలిండర్లు కనిపిస్తాయి.ఇలా రోజు లక్షలలో డబ్బులు వసూళ్లకు పాల్పడుతూ అక్రమ ఆర్జన కు పాల్పడుతున్న గాని సంబంధిత జిల్లా డివిజనల్ స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు దారితీస్తోంది.

## ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి


**శంకరపట్నం,అక్టోబర్ 07 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
ప్రమాదవశాత్తు కాలువలో జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన చల్లూరి వీరయ్య(50) ఆదివారం సాయంత్రం ఆవుకి గడ్డి కోసుకొస్తానని చెప్పి ఇంట్లో నుండి వెళ్ళాడు. రాత్రయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతనికి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. వెంటనే తన కుమారులు జగదీష్,అంజి చుట్టుపక్క పరిసరాలు వెతికినా ఆచూకీ లభించలేదు. సోమవారం అదే గ్రామానికి చెందిన చల్లూరి అనిల్ కాలువలో మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. ఎస్సారెస్పీ కాలులో చెత్తకు తట్టుకొని మృతదేహం కనబడడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. తన భర్త ప్రమాదవశాత్తు కాలువలో కాలు జారి పడిపోయాడని, తన భర్త మరణం పై ఎలాంటి అనుమానం లేదని భార్య చల్లూరి రమ కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొత్తపల్లి రవి తెలిపారు.

## అంజన్నకు మకర తోరణం బహుకరణ..



**జమ్మికుంట, అక్టోబర్ 07( మన వార్త ప్రతినిధి):**
నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు సమృద్ధిగా పండి రైతులు ఆనందంగా ఉండాలని అంజన్నను కోరుకున్నట్లు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం జమ్మికుంట మండల పరిధిలోని నాగారం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారికి మకరతోరణాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నికల సమయంలో ఇక్కడికి వచ్చానని,తాను కూడా అంజన్న భక్తుడినేనని ఎంతో మహిమాన్వితమైన ఈ ఆలయానికి మరల రావడం సంతోషాన్ని కలిగించిందని,రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.నాగారం నుండి ఎల్లంపల్లి వెళ్లే మట్టిరోడ్డు పూర్తిగా పాడైందని ఈ దారి పూర్తయితే తమ ప్రాంతానికి రహదారి సమస్యలు తప్పినట్టుగా అవుతాయని,దీన్ని దృష్టిలో ఉంచుకొని రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించవలసిందిగా గ్రామ ప్రజలు కోరగా,సానుకూలంగా స్పందించిన ప్రణవ్ త్వరలోనే సంబంధిత మంత్రితో మాట్లాడి రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.గతంలో చెప్పినట్టుగా హుజురాబాద్ ప్రజల అభివృద్ధి భాధ్యత నాదని,ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని గడప గడపకు అందించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.అనంతరం ఆలయ అర్చకులు ప్రణవ్ కు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా అన్నం ప్రవీణ్..



**జమ్మికుంట, అక్టోబర్ 07( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు డాక్టర్ చీమ శ్రీనివాస్ సారథ్యంలో రాష్ట్ర నూతన కమిటీ 60 మందితో ఏర్పాటైన సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు అన్నం ప్రవీణ్ తెలంగాణ ఉద్యమ ఫోరం యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా నియమితులయ్యారు.ఈ సందర్భంగా అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ టీ యు ఎఫ్ యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా నియమించిన టీ యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమ సహచరులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం బలోపేతానికి అనునిత్యం కృషి చేసి, ఉద్యమ యువకులందరినీ టీ యు ఎఫ్ లో భాగస్వామ్యం చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తానని చెప్పారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులందరూ అన్నీ కోల్పోయి రాష్ట్రాన్ని సాధిస్తే, ఉద్యమకారుల, అమరవీరుల త్యాగాల పునాదుల మీద అధికారం చేపట్టిన కే సి ఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను తీవ్రంగా నష్ట పరిచి, నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడానికి నిత్యం కృషి చేస్తానని అన్నం ప్రవీణ్ తెలిపారు.

## పదవి ఉన్నా లేకున్నా ప్రజలతోనే...



**-మాజీ సర్పంచ్ చిర్ర సుమలత విజయ్ కుమార్ గౌడ్**
**హసన్ పర్తి అక్టోబర్ 8 (మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** హసన్ పర్తి మండలంలోని మడిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చిర్ర సుమలత విజయ్ కుమార్ గౌడ్ గత మూడు రోజుల క్రితం అనంతసాగర్ గ్రామ శివారులో ఓ గుర్తు తెలియని వాహనం ఎదురుగా బైక్ పై వస్తున్న ముగ్గురు ప్రయాణికులను ఢీకొట్టడంతో పక్కనే ఉన్న పంట పొలాల్లో పడిపోగా కాళ్లు చేతులు విరుగగా అటువైపుగా వస్తున్న వాహనదారులు చూసి వెంటనే 108 వాహనానికి సమాచారం అందించగా ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు ఈ విషయంపై మడిపల్లి గ్రామ ప్రజలు తాజా మాజీ సర్పంచ్ చిర్ర సుమలత విజయ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకుపోగా ప్రజల ఆదేశాల మేరకు తన సొంత ఖర్చుతో మడిపల్లి నుండి అనంతసాగర్ గ్రామ శివారు వరకు ప్రధాన రహదారి కి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలును డోజర్ సహాయంతో రెండు కిలోమీటర్ల మేర తొలగించారు. ఈ విషయంపై మడిపల్లి గ్రామస్తులు మాజీ సర్పంచ్ సుమలత విజయ్ కుమార్ ను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.